స్థాపితం : 1930 LONGEST LIVING NEWSPAPER IN TELUGU JOURNALISM

స్థాపకుడు : నెల్లూరు వెంకట్రామానాయుడు

జీవప్రదాత : నెల్లూరు శ్రీరామమూర్తి

# జమీన్‌రైతు

సంపుటి : 78 సంచిక 37 14-9-2007 శుక్రవారం 16 పేజీలు విడి ప్రతి : రూ. 5/-




D.R. UTTHAMA HOTEL

Winner of EXCELLENCE AWARD 2004, 05 & 06



INDRALOK, A Banquet Hall

Nellore - 524 003 Ph: 0861 - 2317777

# చావును జయించిన జనార్దన్‌రెడ్డి!

మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దన్‌రెడ్డి త్రుటిలో మృత్యు కౌగిలి తప్పించుకున్నారు. త్రుటి అంటే త్రుటి మాత్రమే. ప్రాణాలు అనంతవాయువులో కలిసిపోవడానికి, నేల మీద నూకలు మిగలడానికి మధ్య అంతరం కనురెప్ప మూసి తెరచే సమయమన్న ఊహ కూడా అందరూ భరించలేరు. అటువంటిది ఆ పరిస్థితిని స్వయంగా, అనుభవపూర్వకంగా ఎదుర్కోవలసి రావడం అంటే మనిషన్న వాడి మనసు ఎంతగా చలించి పోతుందో వర్ణించి చెప్పలేము. దురదృష్టవశాత్తు జనార్దన్ రెడ్డి గారికి, ఆయన సతీమణి, స్త్రీ శిశు సంక్షేమ మంత్రిణి నేదురుమల్లి రాజ్యలక్ష్మమ్మ గారికి ఆ చేదు అనుభవం ఎదురైంది. 7తేదీ, సూర్యుడి నిద్రమత్తు పూర్తిగా వదలని ప్రాతఃకాలంలో, విద్యానగర్ సమీపంలో నక్సలైట్లు పేల్చిన మందుపాతర నుంచి ప్రాణాలతో బయటపడడం నిజంగా వారిద్దరి అదృష్టం. ఆ దృశ్యం చూసిన వారికి, ఆ దుర్ఘటన జరిగిన తీరు విన్నవారికి వారిద్దరూ జీవంతో కనిపిస్తారని నమ్మడం అసాధ్యం. భగవంతుడే లిప్తపాటులో తన నిర్ణయం మార్చుకోవడం ద్వారా మాత్రమే అది సాధ్యమైందనడం నిజం. జనార్దన్‌రెడ్డి గారు ఒక విధంగా చావును జయించాడు. లేదా మృత్యు దేవత ఆయనతో సల్పిన పోరులో ఓటమి పాలైందనే అనుకోవచ్చు.

ఆ దృశ్యం చూస్తే జుగుప్సతో ఒళ్లు జలదరించి పోతుంది. భయంతో శరీరం ఘనీభవిస్తుంది. మనసు వికలమౌతుంది. మొద్దుబారి పోతుంది. ఆలోచనలు స్తంభించి పోతాయి. కడుపులో చేయిపెట్టి దేవినట్లౌతుంది. స్మశాన వైరాగ్యం ఆవరిస్తుంది. అంత భయానకంగా, బీభత్సంగా జరిగిందా దుర్ఘటన. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ స్వీకరించడానికి ఉదయం ఆరు గంటలకు వాకాడు నుంచి బయలుదేరారాయన. దాదాపు పాతిక కార్లలో అనుచరులు ఆయన్ను

తరువ 4వ పేజీలో



మందుపాతర పేలాక చిట్టేడు నుంచి నెల్లూరుకు కారులో బయలుదేరుతూ కన్నీళ్లు పెడుతున్న రాజ్యలక్ష్మమ్మ, ప్రక్కన జనార్దన్‌రెడ్డి వున్నారు.



## హృదయపూర్వక కృతజ్ఞతాంజలి

మా ఆహ్వానాన్ని మన్నించి 05.09.2007తేది

హైదరాబాదు H.I.C.C. NOVOTELలో జరిగిన

మా కుమారుడు

చి॥ సతీష్

ప్రముఖ కాంట్రాక్టర్ వేణుంబాక సురేష్‌రెడ్డి – శిరీషల కుమార్తె

చి॥సౌ॥ దీప్తిల

కళ్యాణానికి విచ్చేసి

శుభాశీస్సులందచేసిన వారందరికీ

మా హృదయపూర్వక కృతజ్ఞతలు.

పూండ్ల వెంకురెడ్డి, కాంట్రాక్టర్

పూండ్ల అరుణ

నెల్లూరు

# నీ జ్ఞాపకాలు... మా హృదయంలో పదిలం!



## స్వర్గీయ బుర్లా నాగార్జునరెడ్డి

కాంగ్రెస్ పార్టీ నాయకులు, నెల్లూరు.

మంచి మాటవల్లే మంచి మిత్రులు లభిస్తారు.
అన్ని వేళలా పది మంది మంచి కోసం పరితపించిన
నీవు లేకుండా పోయావంటే నమ్మలేకున్నాం...
విధిరాతను ఎవరూ తప్పించలేక పోవచ్చు.
కాని స్నేహమేరా జీవితం...
స్నేహమేరా శాశ్వతమంటూ...
మా హృదయంలో నీ జ్ఞాపకాలు పదిలం!

డాక్టర్ వై. మనోజ్‌కుమార్‌రెడ్డి, ఎం.డి.,
వై.శ్రీనివాసులురెడ్డి
పుచ్చలపల్లి విజయకుమార్‌రెడ్డి

పొన్నపోలు సుధాకర్‌రెడ్డి
పొన్నపోలు జగన్‌రెడ్డి
నెల్లూరు

మార్తా పిచ్చిరెడ్డి
దేగపూడి కృష్ణమోహన్‌రెడ్డి
నెల్లూరు

బత్తల సుధాకర్‌రెడ్డి
శ్రీ చాముండేశ్వరి గ్రానైట్స్
నెల్లూరు

## మురికి కూపంలా బస్టాండ్

పొదలకూరులోని పంచాయతీ బస్టాండు మురికికూపంలా మారింది. ఆలనా పాలనా లేకపోవడంతో మురుగునీరు చేరి, బురదమయమయ్యి పందులు పొర్లాడుతుండడంతో బస్టాండుకు వచ్చే ప్రయాణీకులు ముక్కులు మూసుకొని రావాల్సి వస్తున్నది. దీనికి తోడు బస్టాండులో దుకాణాలు ఏర్పాటు

### పట్టించుకోని పంచాయతీ

చేసుకొన్న వారు చెత్తా చెదారాలను, వ్యర్థాలను బస్టాండులోనే పడేస్తున్నారు. గత నాలుగు దశాబ్దాలుగా బస్టాండు పరిస్థితి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంది. కనీసం బస్టాండులో పడ్డ గుంటలను సైతం పూడ్చకపోవడంతో వర్షాలు పడ్డప్పుడు నీరు చేరి ప్రయాణీకులు నానా ఇక్కట్లు పడుతున్నారు. వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణీకులకు కూడలిగా ఉండే ఈ బస్టాండు బాగోగులు పట్టించుకోవాలి.



విద్యానగర్ వద్ద పేలిన మందుపాతరలో మరణించిన బుర్లా నాగార్జునరెడ్డి మృతదేహం వద్ద భావోద్వేగంతో జనార్ధనరెడ్డి దంపతులు.

## వెంకటగిరిలో వరుస చోరీలు

వెంకటగిరి చుట్టుపక్కల ప్రాంతాల్లో వరుస దొంగతనాలతో ప్రజలు భయభ్రాంతులకు గురౌతున్నారు. ఈ నెల 5,6 తేదీలలో వెంకటగిరిలోని పల్లివీధి, మాసాపేటల ప్రాంతాలు, డక్కిలిలో పలు ఇళ్లలో దొంగతనాలు జరిగాయి. తాళాలు వేసి వున్న ఇళ్లను గమనించిన దొంగలు సజావుగా తమ పని

### నిద్రాణంగా పోలీసు

చక్కబెట్టుకొని వెళ్తున్నారు. బాలాయపల్లి మండలంలోని పలు గ్రామాల్లోనూ దొంగలు ప్రవేశించి పెద్ద ఎత్తున బంగారు నగలు, నగదు, వెండి వస్తువులు, దోచుకొని పోతున్నారు. గత కొన్ని నెలలుగా వెంకటగిరి నియోజక వర్గంలోని ప్రజలు దొంగతనాల బారిన పడుతున్నా ఇప్పటి వరకు పోలీసులు ఎవరినీ పట్టుకోవడం కానీ, రికవరీలు గానీ చేసిన దాఖలాలు లేవు. రాత్రి పూట గస్తీ అంతంత మాత్రంగానే వుం

తొరవ 14వ పేజీలో

# పొదలకూరు దాహార్తి తీర్చరా?

పొదలకూరులో తీవ్ర మంచినీటి ఎద్దడి నెలకొంది. ప్రభుత్వం నీటి సమస్యను పరిష్కరిస్తామని, మంచినీటిని ప్రజలందరికీ అందిస్తామని చెబుతున్నా ఆ మాటలు నీటిమూటలయ్యాయి. గొంతెండిపోతుండడంతో పొదలకూరు ప్రజలు నీటికై పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. నాలుగు కోట్ల రూపాయల నిధులతో తాగునీటి పథకం మంజూరైనా అది ఇంతవరకు ప్రారంభానికి నోచుకోకపోవడంతో స్థానికులు మంచినీటి కోసం దూరప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది. రోజువిడిచి రోజు కొళాయిల్లో వచ్చే మంచినీరు సక్రమంగా సరఫరా జరగకపోవడం, ఒకవేళ నీటి సరఫరా

### త్రాగునీటి పథకాన్ని ప్రారంభించండి

ఉన్నా అదీ అరకొరగా ఉండడంతో ప్రజల దాహం తీరడం లేదు. వచ్చే కొద్దిపాటి నీటికోసం రోడ్లపై తరచు మంచినీటి యుద్ధాలు జరుగుతున్నాయి. పెరిగిన జనాభాకు అనుగుణంగా తాగునీటి సామర్థ్యాన్ని పెంచకపోవడంతో తాగునీటి కొరత ఏర్పడిందనాలి. పట్టణంలోని అన్ని బోర్లు, బావుల్లో ఉప్పునీరు వస్తుండడంతో లింగంపల్లి తోపు నుంచి బోర్లకు బిగించిన మోటార్ల ద్వారా పట్టణానికి నీటి సరఫరా జరుగుతుంది. జలవనరులు తగ్గిపోవడం నీటి సమస్యను జటిలం చేస్తున్నది. పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఇంకా పైపులైను వేయకపోవడంతో అందరికీ నీటి సరఫరా

తొరవ 14వ పేజీలో



నెల్లూరులో జరిగిన పాత్రికేయుల సమావేశంలో బిజెపి జాతీయ నేత వెంకయ్యనాయుడు. ప్రక్కన ఆంజనేయరెడ్డి, సురేష్‌రెడ్డి.



అల్లూరు ఆర్‌కె హైస్కూల్ లెక్కల టీచర్ రాజేశ్వరరావును ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో సత్కరిస్తున్న మంత్రి రామనారాయణరెడ్డి, ఎమ్మెల్సీ బాలసుబ్రహ్మణ్యం, జడ్పీ ఛేర్మన్ గోవర్ధన్‌రెడ్డి తదితరులు.

## కావలిలో సినిమాకు వెళ్తే నరకమే!

కావలి నగరంలోని సినిమా హాళ్లు ప్రేక్షకులకు వినోదాన్ని కలిగించకపోగా వారి పాలిట శాపంలా మారాయి. రోజువారి జీవితంలో కొంత ఉపశమనం కోసం, కొద్దిసేపు కుటుంబంతో కలసి ఆనందంగా గడిపేందుకు సినిమాలకు వెళ్తుంటారు. అయితే కావలిలోని సినిమా హాళ్ళ యాజమాన్యం నిర్లక్ష్యం కారణంగా థియేటర్లకు వచ్చే ప్రేక్షకులు తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నారు. ఏ థియేటర్‌లోనూ శుభ్రత పాటించడంలేదు. సీట్లు విరిగిపోయి

### కనీస సౌకర్యాలు కరవైన హాళ్లు

ఉండడం, చుట్టుపక్కలంతా గుట్కాలు ఉమ్మివేసి ఉండడంతోపాటు, టాయిలెట్లు కంపుకొడుతుండడంతో సినిమా హాలుకు వచ్చే వారు డబ్బులుపెట్టి కష్టాలను కొని తెచ్చుకొంటున్నారు. పారిశుధ్యం కరువవ్వడంతో థియేటర్లలో దోమల మోత జాస్తిగా వుంది. కనీస సౌకర్యాలు కల్పించని థియేటర్ యాజమాన్యాలు కొత్త సినిమా వచ్చినపుడు మాత్రం తమ ఇష్టానుసారం టిక్కెట్ల రేట్లు పెంచి వసూలు చేస్తు

తొరవ 14వ పేజీలో



స్వర్గీయ బెజవాడ గోపాలరెడ్డి స్మారకంగా వివిధ సంస్థలకు ఆర్థిక పురస్కారాలు ప్రదానం చేసిన సభలో జ్యోతిప్రజ్వలన చేస్తున్న మంత్రి రామనారాయణరెడ్డి, జె.వి.రెడ్డి, ప్రక్కన వివేకానందరెడ్డి, జి.వి.నరసింహం.

## కావలి సబ్‌జైలు పూర్తయ్యేదెన్నడు?

కావలిలో నిర్మించ తలపెట్టిన సబ్‌జైలు కాంట్రాక్టర్ పుణ్యమాఅని అసంపూర్తిగా నిలిచిపోయింది. ఇప్పుడు ఉండే జైలులో కనీస సౌకర్యాలు లేకపోవడంతో ఖైదీలతోపాటు జైలు సిబ్బంది కూడా ఇబ్బందులు పడుతున్నారు. గత సంవత్సరం ప్రస్తుతం సబ్‌జైలు ఉండే ప్రాంగణంలోనే కొత్త భవనాన్ని నిర్మించేందుకు అధికారులు టెండర్లు పిలిచారు. అయితే మొదటగా టెండరు పొందిన వ్యక్తి వేరొకరికి సబ్ లీజుకు ఇవ్వడం, ఆ కాంట్రాక్టరు నిర్మాణం పూర్తి చేయకుండానే చేతులెత్తేయడంతో అసంపూర్తిగా మిగిలిపోయింది. సంవత్సరకాలంగా నిర్మాణ పనులు ఆగిపోయి, కాంట్రాక్టర్ పత్తాలేకుండా

### సబ్ కాంట్రాక్టర్ పరార్

పోయినా పట్టించుకొనే వారు లేకపోవడంతో ఖైదీలు, వారికి రక్షణ కల్పించే జైలు సిబ్బంది అవస్థలు పడుతున్నారు. జిల్లా అధికారులు ఇప్పటికైనాస్పందించి ఆ కాంట్రాక్టర్ ఎవరో గుర్తించి నిర్మాణం పూర్తి చేయించాల్సి ఉంది. లేకుంటే ఖైదీలు ఇక్కడ నుంచి తప్పించుకోవడం ఖాయం.

# శ్రద్ధాంజలి

చెరగని చిరునవ్వుతో అందరి అభిమానం
పొందిన అమృతమూర్తి, సోదర సమానులు

## శ్రీ బుర్లా నాగార్జునరెడ్డి గారు

07.09.07తేదిన దైవ సన్నిధి చేరారు.
ఆయన అకస్మిక మరణం మాకు తీరని లోటు.
వారి ఆత్మకు శాంతిని కలుగజేయమని భగవంతుని ప్రార్థిస్తూ....
శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

**చిట్టమూరు వాసుదేవరెడ్డి**
**చిట్టమూరు మహతి**
**చిట్టమూరు మహర్షిరెడ్డి**

రాజవోలు గ్రామం, ఎఎస్‌పేట మండలం, నెల్లూరు జిల్లా.

**ఉత్తరక్రియలు:** తేది 19.09.2007 బుధవారం
ప్లాట్ నెం:304, మైత్రి హోమ్స్, శ్రీనగర్ కాలనీ,
మినీబైపాస్‌రోడ్డు, నెల్లూరులోని వారి స్వగృహము నందు జరుగును.



శ్రీ బుర్లా నాగార్జునరెడ్డి
కాంగ్రెస్ పార్టీ నాయకులు

# మరువలేము... మిత్రమా!



మహోన్నత వ్యక్తిత్వం - ఎక్కడున్నదో గ్రహించడం కష్టం
అకాల మరణంతో నీ వ్యక్తిత్వ సుగంధాలు
నలు దిక్కులా ప్రసరించాయి
ఆత్మీయుల హృదయాలన్నీ మెలి తిప్పినంతగా బాధపడ్డాయి
శాశ్వత సత్యాన్వేణకు సుదూర తీరాలకు వెళ్లిన
మా ఫౌండేషన్ సంస్థాపక సభ్యులలో ఒకడైన ఆప్తమిత్రుడు

**స్వర్గీయ బుర్లా నాగార్జునరెడ్డి గారికి**

మా స్మృత్యంజలి.

## శ్రీ షిర్డిసాయి రూరల్ వెల్ఫేర్ అండ్ మెడికల్ ఫౌండేషన్

దర్గామిట్ట, నెల్లూరు.

# పేదల దరి చేరని ఇందిరమ్మ!



ఈ యువకులు చేసే తూకుమాలిష్ సర్వేకు విలువేముంది?

సెప్టెంబర్ ఒకటవ తేదీ నుంచి జిల్లా వ్యాప్తంగా ఇంటింటా ఇందిరమ్మ కార్యక్రమం ప్రారంభమైంది. రెండవ విడత ఇందిరమ్మ పథకం కింద లబ్ధిదారులను గుర్తించడం, వృద్ధులు, వికలాంగులకు పెన్షన్లు మంజూరు చేయడం, లబ్ధిదారుల పూర్తి వివరాలను సేకరించడం ఇంటింట ఇందిరమ్మ కార్యక్రమం ముఖ్య వుద్దేశ్యం.

అన్ని మండలాల్లో ఈ నెల 1 నుంచి 15వ తేదీ వరకు ఇంటింట ఇందిరమ్మ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వాస్తవానికి ఒక్కో మండలంలో మూడు నుంచి ఐదు బృందాలుగా ఏర్పాటు చేయాలి. ఈ బృందాలకు మండల పరిషత్ అభివృద్ధి అధికారి, మండల తహశీల్దార్, ఇతర శాఖల అధికారులు పర్యవేక్షకులుగా వ్యవహరించాలి. ఇంటింట ఇందిరమ్మ కార్యక్రమం కోసం నియమించిన బృందాలలోని వ్యక్తులకు కుటుంబ సర్వే పట్ల పూర్తి అవగాహన అవసరం.

అయితే ఇంటింటా సర్వే కోసం గ్రామాల్లోని కొంతమంది యువకులను తాత్కాలిక ప్రాతిపదికన నియమించుకొని కార్యక్రమం నిర్వహిస్తున్నారు. పర్యవేక్షకులుగా వ్యవహరించాల్సిన మండల స్థాయి అధికారులు ఆయా నియోజక వర్గాల శాసనసభ్యులు పాల్గొనే గ్రామంలో మాత్రమే హాజరవుతున్నారు. ముందుగా మండల పరిధిలో ఏ గ్రామంలో ఇంటింట ఇందిరమ్మ కార్యక్రమం నిర్వహిస్తారో దండోరా వేయించి ఆ రోజు ప్రజలందరూ గ్రామంలో వుండేటట్లుగా చూసుకోవాలి. అధికారులు మాత్రం ముందుగా ఏ గ్రామంలో కూడా దండోరా వేయించడం లేదు. దీంతో ఎక్కువ శాతం మంది ప్రజలు కూలి పనులకు ఇతర పనుల నిమిత్తం వేరే ప్రాంతాలకు వెళ్లడం వల్ల సర్వే కార్యక్రమంలో పాల్గొనే అవకాశం కోల్పోతున్నారు.

సమాజం పట్ల పూర్తి అవగాహన లేని యువకుల చేత సర్వే చేయిస్తుండటంతో అర్హులైన లబ్ధిదారులను గుర్తించలేక పోతున్నారు. ఒక్కో ఇంటికి వెళ్లి యజమాని పేరు, రేషన్ కార్డు నెంబర్ నమోదు చేసుకొని వస్తున్నారు. అసలు సర్వే ఎందుకు చేస్తున్నారు, దీనివల్ల ప్రజలకు ఎంత వరకు లబ్ధి చేకూరుతుంది? పక్కా ఇల్లు నిర్మించాలా, నివేశన స్థలం మంజూరు చేయాలా? అనే వివరాలను ప్రజలకు తెలియపరచడం లేదు.

సర్వే బృందంతో పాటు కెమెరామెన్‌ను కూడా వెంట తీసుకెళ్లి లబ్ధిదారుని కుటుంబ సభ్యులతో కూడిన ఫోటో తీయించాలి. కొన్ని మండలాల్లో ఇది అమలు చేస్తుండగా, మరికొన్ని మండలాల్లో సర్వే చేసిన మరుసటి రోజు లబ్ధిదారుని ఫోటోలు తీస్తున్నారు. తొలివిడత ఇందిరమ్మ పథకం ఎంపికలో అనేక అక్రమాలు జరిగాయన్న కారణంతో, రెండవ విడత ఇంటింట ఇందిరమ్మ సర్వే కార్యక్రమాన్ని ఎటువంటి అపోహలకు తావులేకుండా నిర్వహించాలని జిల్లా అధికార యంత్రాంగం గట్టి చర్యలు తీసుకుంది. కొంత మంది మండల స్థాయి అధికారుల ఉదాసీనత, నిర్లక్ష్యం కారణంగా ఈ కార్యక్రమంలో అర్హులైన వారిని గుర్తించలేక పోతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటా ఇందిరమ్మ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని నిర్వహించాలని నిర్ణయించింది. అందుకు అవసరమైన నిధులను కూడా మండల ప్రజా పరిషత్తులకు విడుదల చేసింది. అయితే మండల స్థాయి అధికారులే ఆ కార్యక్రమం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ సంకల్పాన్ని దెబ్బ తీస్తున్నారు.



## సమాచారం లేదు!

మా కాలనీలో ఇంటింట ఇందిరమ్మ సర్వే కార్యక్రమానికి అధికారులు వస్తారన్న సమాచారాన్ని ముందుగా తెలియజేయలేదు. దీంతో కాలనీలో నివశిస్తున్న వారు కొంత మంది వివిధ పనుల నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్లి పోతున్నారు. సర్వే కోసం వచ్చిన అధికారులు ఎందుకు వచ్చారన్న విషయాన్ని చెప్పకుండా కుటుంబ యాజమాని పేరు, రేషన్‌కార్డు నెంబరు రాసుకుని పోయారు.

– నాటూరు ఈశ్వరమ్మ, ముత్తుకూరు



## పక్కా ఇళ్లు నిర్మించాలి!

గ్రామంలో పలువురికి ఇళ్ల స్థలాలు లేక ఒకే ఇంట్లో రెండు, మూడు కుటుంబాల వారు నివశిస్తున్నారు. దీంతో మెలిగేందుకు ఇబ్బందికరంగా వుంది. సర్వే చేసేందుకు వచ్చిన అధికారులకు కూడా ఇళ్ల స్థలాలు కావాలన్న విషయాన్ని తెలియజేశాను. వాళ్లు కేవలం ఇంటి ముందు నిలబెట్టి ఫోటోలు తీసుకున్నారే తప్ప ఏం చెప్పలేదు. గ్రామంలో లెక్కలేనంత మందికి ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇవ్వాలి.

– రాగాల పద్మ, ముత్తుకూరు



## నా పేరు రాసుకోలేదు!

వివాహం చేసుకుని తల్లిదండ్రులతో కలిసి ఒకే ఇంట్లో నివశిస్తున్నాను. సర్వే చేయుడానికి వచ్చిన అధికారులను నాకు ఇంటి స్థలం కావాలని కోరాను. అయినా కూడా అధికారులు నా పేరు నమోదు చేసుకోలేదు. సర్వేకోసం వచ్చిన వారు అనర్హులను నమోదు చేసుకుంటున్నారు. అధికారులు స్పందించి నిజమైన వారికి న్యాయం చేయాల్సిన అవసరం వుంది.

– నాటూరు శివయ్య, ముత్తుకూరు



## ఇళ్లు ఎలా కడతారు?

ప్రస్తుతం నేను నివశిస్తున్న ఇంటికి పట్టాలేదు. అనేక దఫాలు అధికారులకు పట్టా మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసినా పట్టించుకోలేదు. ఇప్పుడు సర్వేకోసం వచ్చిన అధికారులు పక్కా ఇళ్లు నిర్మిస్తామని చెప్పారు. పట్టా మంజూరు చేయకుండా ఇంటిని ఎలా నిర్మిస్తారో అర్థం కావడం లేదు. సర్వే అధికారులు ఎటువంటి సమాచారం చెప్పకుండా కేవలం పేరు నమోదు చేసుకుని వెళ్లారు.

– నెల్లూరు సుబ్రహ్మణ్యం, ముత్తుకూరు


సప్తమ వర్ధంతి



కీ॥శే॥ శ్రీ జక్కా రంగారెడ్డి

(మరణం - 18.09.2000)

మహనీయుని దివ్యస్మృతికి
మా భాష్పాంజలి

జక్కా కామేశ్వరమ్మ (భార్య)

కుమారులు

జక్కా కోదండరామిరెడ్డి

జక్కా శ్రీనివాసులురెడ్డి

జక్కా శివనారాయణరెడ్డి

మరియు

కుటుంబసభ్యులు



# ఉత్తరక్రియలు

మా అభివృద్ధికి నిరంతరం కృషి చేసి

మాకు ఉన్నత స్థాయిని కల్పించి

మార్గదర్శకులుగా నిలచిన మహోన్నత వ్యక్తి

## శ్రీ పిట్టు అయ్యల్‌రెడ్డి గారు

06.09.2007తేది గురువారం పరమపదించారు.

వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని

ప్రార్థిస్తూ.... శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

---

**పెద్దకర్మ :** తేది 22.09.2007 శనివారం నెల్లూరు, బాలాజీనగర్ అయ్యల్‌రెడ్డి అపార్ట్‌మెంట్‌లోని మా స్వగృహం నందు జరుగును.

బంధుమిత్రులకు తెలియజేయడమైనది.

---

భార్య: పిట్టు పద్మావతమ్మ

కుమారుడు - కోడలు : పిట్టు ఆనంద్‌బాబు - హిమ

కుమార్తె - అల్లుడు : దొడ్ల ఆదిలక్ష్మి - వినయకుమార్‌రెడ్డి

మనుమలు - మనుమరాళ్ళు

అభినవ్‌రెడ్డి, అన్విత, విశాల్, శీతల్

# అశ్రునివాళి



స్వర్గీయ బుర్లా నాగార్జునరెడ్డి

మంచి మనసుగల మహోన్నత వ్యక్తి

బంధు మిత్ర కోటికి ప్రీతిపాత్రుడు

అకాల మరణంతో సుదూర తీరాలకు వెళ్లిన

## స్వర్గీయ బుర్లా నాగార్జునరెడ్డి గారికి

ఇదే నా అశ్రునివాళి.

**వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి**

కాంట్రాక్టర్, రామ్మూర్తినగర్,

నెల్లూరు

Edited, Printed and Published by N. Dolendra Prasad. Ph: 091-861-2327354, Offset Printing at Zaminryot Press, Nellore.